క్లుప్తంగా

పాఠశాల వార్షికోత్సవం



బోనాలతో విద్యార్థుల నృత్య ప్రదర్శన

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని కాసులాబాద్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రాత్రి వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అనుగుణంగా విద్యార్థులు నిర్వహించిన బోనాల జాతర, నృత్యాలు, కోలాటం ప్రదర్శనలు అందరినీ అలరించాయి. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి, దుబ్బాక ఎంఈఓలు ప్రవీణ్‌బాబు, అంజాగౌడ్, ప్రభుదాసు, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, హెచ్‌ఎం రామచంద్రారెడ్డి, ఉపాధ్యాయులు విఠల్, సురేశ్, కృష్ణమూర్తి, శివకుమార్, విద్యాప్రకాశ్, రామచంద్రం, వినోద, రాజేశ్వరి ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు వెన్నెల, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చేందుకే..



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు మల్లికార్జున్

హుస్నాబాద్: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట, గాంధీ, మల్లె చెట్టు, అంబేడ్కర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో పనుల నిమిత్తం వచ్చే వివిధ ప్రాంతాల ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశ్యంతో చలివేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.

వెయ్యి రోజుల ప్రణాళికపై అవగాహన

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని విఠలాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా బుధవారం గర్భిణులు, బాలింతలకు వెయ్యి రోజుల ప్రణాళికపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పటి నుంచి బిడ్డ పుట్టిన రెండేళ్ల వరకు చాలా ప్రాధాన్యం ఉన్న దశగా గుర్తించాలన్నారు. ప్రతినెలా తల్లుల బరువు చూసుకొని, బిడ్డ అభివృద్ధిపై ఎప్పటికప్పుడు దృష్టిపెట్టాలని సూచించారు. అంగన్‌వాడీ ద్వారా అందించే పోషకాహారం, పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

జీవాలకు వైద్య పరీక్షలు



జీవాలకు టీకాలు వేస్తున్న విద్యార్థులు

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని చంద్లాపూర్‌లోని పశు పంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం మాచాపూర్‌లో విద్యార్థులు జీవాలకు వైద్య పరీక్షలు చేశారు. సుమారు రెండు వేల జీవాలకు ఉచితంగా టీకాలు వేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పరశురామ్ పశువులు, జీవాలకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు జాతీయ సేవా పథకం గురించి వివరించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నీటి సరఫరా నిలిపివేత

సిద్దిపేటజోన్: కొండపాక మండలం మంగోల్ నీటి శుద్ధికేంద్రం నుంచి సిద్దిపేట నియోజకవర్గానికి సరఫరా అయ్యే మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతుల వల్ల గురువారం నియోజకవర్గ పరిధిలో తాగునీరు సరఫరా ఉండదని ఈఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం యథావిధిగా నీటి సరఫరా ఉంటుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

గజ్వేల్‌రూరల్: స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సెట్విన్ జిల్లా సమన్వయకర్త అమీనబాను బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గజ్వేల్‌లోని సెట్విన్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సక్తిగలవారు ఉదయం 10 నుంచి సాయంత్రం 5లోపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 98486 20806, 87908 10172, 93475 10156 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మండలంలోని తిగుల్ గ్రామంలో 5 వేలకు పైగా జనాభా ఉంది. 13 వందల కుటుంబాలు నివసిస్తున్నాయి. మండలంలోనే ఇది అతిపెద్ద గ్రామ పంచాయతీ. గ్రామంలో అనేక సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



మురుగుకూపంలా మారిన కుడికుంట

తిగుల్ సమస్యల తెగుల్

మురుగు కూపంలా కుడికుంట
- నిరుపయోగంగా ఫంక్షన్ హాల్
- ప్రమాదకరంగా మ్యాన్‌హోల్స్
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

జగదేవ్‌పూర్(గజ్వేల్): మండల పరిధిలోని తిగుల్ గ్రామంలోని మురుగు కుంట అనారోగ్యాలకు నెలవుగా మారింది. అంతర్గత రోడ్లు ధ్వంసమయ్యాయి. కొన్ని నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలాయి. తెరుచుకున్న మ్యాన్ హోల్స్ ప్రజలను భయపెడుతున్నాయి.

భయపెడుతున్న మ్యాన్‌హోల్

స్థానిక బీసీ కాలనీలో అండర్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. అందుకోసం తీసిన మ్యాన్‌హోల్స్ ప్రమాదకరంగా మారాయి. పై కప్పులు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందో తెలియని పరిస్థితి. పలుచోట్ల కాలనీవాసులే గుర్తుకోసం వాటి చుట్టూ రాళ్లను పెట్టుకున్నారు. అధికారులకు ఎన్నిమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నిరుపయోగంగా ఉన్న ఫంక్షన్‌హాల్

కుడికుంటలోకే మురుగునీరు

గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల ఇళ్ల మధ్య ఉన్న కుడికుంట మురుగు కూపంలా మారింది. వివిధ కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు ఈ కుంటలోనికే చేరుతోంది. అలాగే చాలా మంది చెత్తాచెదారాన్ని దానిలోనే వేయడంతో డంపు యార్డుగా మారిపోయింది. కుంటలో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. దోమలు విజృంభిస్తున్నాయి. దీంతో అనారోగ్యం బారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గతంలో అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్సీ కుంటను పూడ్చి మార్కెట్ యార్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ నీటి మూటలాగానే మిగిలింది.

అసంపూర్తిగా ఫంక్షన్ హాల్

తిగుల్‌లో గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.60 లక్షలతో ఫంక్షన్ హాల్ నిర్మించారు. నిర్మాణం పూర్తయి ఆరేళ్లు గడుస్తోంది. అయినా ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో ఫంక్షన్ హాల్ నిరుపయోగంగా మిగిలింది. రాత్రయితే అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. అలాగే భోజనశాల నిర్మాణం కోసం మరో రూ.70 లక్షలు మంజూరు చేశారు. కాని ఆ నిర్మాణం పునాదులకే పరిమితమైంది.



నిరుపయోగంగా ఉన్న ఫంక్షన్‌హాల్

మురుగు కుంటతో ఇబ్బందులు



కుడికుంటలో మురుగు చేరడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. నిత్యం విద్యార్థులు అటు నుంచే పాఠశాలకు వెళ్తుంటారు. ఈగలు, దోమలు వృద్ధి చెందడం వల్ల అనారోగ్యం బారిన పడుతున్నాం. చాలా మంది చెత్తను కూడా దానిలో వేయడం వల్ల డంపు యార్డుగా మారుతోంది. వెంటనే అధికారులు స్పందించి దానిని పూడ్చి తగిన చర్యలు తీసుకోవాలి.

– ఆంజనేయులు, గ్రామస్తుడు

రాజ్యాంగ పరిరక్షణ అందరి బాధ్యత



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండల్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): రాజ్యాంగాన్ని పరిరక్షించాలిసిన బాధ్యత అందరిపైనా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి అన్నారు. దూళ్మిట్ట మండలంలోని జాలపల్లి, తోర్నాల గ్రామాలలో బుధవారం నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమాన పరుస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా అంబేడ్కర్‌ను అవమానిస్తూ కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ సమర్థించడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే బీజేపీకి ప్రజలు తగ్గిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, కమలాకర్ యాదవ్, సాయిలు, మహేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అవమానిస్తే ఊరుకోం..

దౌల్తాబాద్(దుబ్బాక): స్వాతంత్య్ర సమరయోధులు, రాజ్యాంగాన్ని అవమానిస్తే చూస్తూ ఊరుకోబోమని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గాజులపల్లి, దొమ్మాట, సూరంపల్లి, ముత్యంపేటలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని బీజేపీ ప్రభుత్వం అవమానిస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు, లాలు, స్వామి, దశరథరెడ్డి, కనకయ్య, నర్సింహులు, సాయికిరణ్, మల్లారెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

పదేళ్లలో బీఆర్‌ఎస్ చేసిందేమీ లేదు

జగదేవ్‌పూర్(గజ్వేల్): పదేళ్ల పాలనలో బీఆర్‌ఎస్ చేసిందేమీ లేదని డీసీసీ అధ్యక్షుడు నర్సారెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి అన్నారు. తిగుల్ గ్రామంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రతిజ్ఞ చేశారు. ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మహేశ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

విలువలను కాపాడడమే లక్ష్యం

కొమురవెల్లి(సిద్దిపేట): రాజ్యాంగ విలువలను కాపాడడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ అన్నారు. మండలంలోని రాంసాగర్, కిష్టంపేట గ్రామాలలో కార్యకర్తలతో కలసి పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

అందరూ ఉద్యమించాలి

మిరుదొడ్డి(దుబ్బాక): రాజ్యాంగ పరిరక్షణే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర బుధవారం మిరుదొడ్డి కేంద్రానికి చేరుకుంది. రాజ్యాంగ పరిరక్షణలో తమ వంతు ఉద్యమిస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. అంబేడ్కర్‌పై జరుగుతున్న కుట్రలను తిప్పి కొట్టడమే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సాయిలు, వెంకట్‌స్వామి గౌడ్, రాజేశ్, భూమాగౌడ్, భూపాల్‌గౌడ్, కిష్టయ్య, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా దరఖాస్తుల స్వీకరణ

సిద్దిపేటజోన్: రాజీవ్ యువ వికాస పథకం దరఖాస్తుల స్వీకరణ పక్కాగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా సాయం చేస్తుందన్నారు. దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు రాయితీలతో కూడిన రుణం అందిస్తున్నారని, 14లోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు మున్సిపల్‌లోని సమాచార కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. ఆయన వెంట మెప్మా అధికారులు సాయి, రమ్య, జ్యోతి తదితరులు ఉన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఆశ్రిత్ కుమార్

గ్రామాల్లో తాగునీటి సమస్య రావొద్దు

ఎంపీఓ మోహన్‌నాయక్

అక్కన్నపేట(హుస్నాబాద్): గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని మండల పంచాయతీ అధికారి(ఎంపీఓ) గుగులోతు మోహన్ నాయక్ ఆదేశించారు. మండలంలోని మోత్కులపల్లి పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలుంటే స్వతరమే మరమ్మతులు చేయించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళ్లలో గ్రామాల్లో తిరుగుతూ సమస్యలను తెలుసుకొని, పరిష్కరించాలని చెప్పారు. మోత్కులపల్లి నర్సరీ వద్ద ఏర్పాటు చేసిన మినీ వాటర్ ట్యాంక్ స్థానంలో మరొకటి నిర్మించేలా తీర్మానం చేశారని చెప్పారు. అదేవిధంగా నర్సరీల్లో పెరుగుతున్న మొక్కలు ఎండిపోవకుండా చూడాలని కోరారు. సింగిల్ మోటార్లు కాలిపోవకుండా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి రవీందర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న మోహన్ నాయక్

పేదల నడ్డి విరుస్తున్న కేంద్ర ప్రభుత్వం



గజ్వేల్‌లోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద సీపీఎం నాయకుల నిరసన

- పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి
- సీపీఎం నాయకులు

గజ్వేల్‌రూరల్/దుబ్బాకటౌన్/కొమురవెల్లి(సిద్దిపేట): పేద ప్రజలపై భారం మోపుతూ కేంద్ర ప్రభుత్వం నడ్డి విరుస్తోందని సీపీఎం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని బుధవారం పలు చోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. గజ్వేల్‌లో అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యుడు సందబోయిన ఎల్లయ్య ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పెంచిన గ్యాస్, చమురు ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. గ్యాస్‌పై రూ.50, పెట్రోల్, డీజిల్‌పై రూ.2 చొప్పున పెంచి కేంద్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలపై భారం మోపడం సరికాదన్నారు. దీంతో దేశవ్యాప్తంగా గ్యాస్‌పై రూ.7వేల కోట్లు, పెట్రోల్, డీజిల్‌పై రూ.35 వేల కోట్ల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి, స్వామి, రాజు, భాషయ్య, ఐలయ్య, రాజు, నర్సింహులు, రమేశ్, భిక్షపతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే దుబ్బాక బస్టాండ్ ఆవరణలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు భాస్కర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంతర్జాతీయంగా చమురు ధరలు పెరగకపోయినా గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమైన చర్య అన్నారు. కార్యక్రమంలో భాస్కర్, సాజిద్, లక్ష్మీనర్సయ్య, రాజు, మహేశ్, మల్లికార్జున్, మల్లేశం, రఫీ తదితరులు పాల్గొన్నారు. కొమురవెల్లిలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్ ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు రోడ్డుపై గ్యాస్ సిలిండర్‌తో నిరసన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల్లో పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలను తమ ఇష్టానుసారంగా పెంచారన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించకపోతే సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సాయిలు, ఇస్తారి, భిక్షపతి, మల్లేశం, యాదయ్య, భరత్ కుమార్ పాల్గొన్నారు.

కెనాల్ పనుల పరిశీలన



దౌల్తాబాద్(దుబ్బాక): మండల పరిధిలోని మాచన్‌పల్లి సరిహద్దులోని రామాయంపేట, చిన్నశంకరంపేట కెనాల్‌కు సంబంధించిన పనులను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, ఫారెస్ట్ అధికారులతో సమీక్ష సమీవేశం నిర్వహించారు. పనులను పూర్తిచేయాలని ఆదేశించారు.

నిలదీసిన కాంగ్రెస్ కార్యకర్తలు

దుబ్బాకరూరల్: మండలంలోని హబ్సిపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిని ఆ గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు నిలదీశారు. బీఆర్‌ఎస్ హయాంలో పదేళ్లు ఎంపీగా ఉన్నా తమ గ్రామాన్ని ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. మల్లన్నసాగర్ నీళ్లు రావడం లేదని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వలేదని వాపోయారు. స్కిల్ యూనివర్సిటీని హబ్సిపూర్ శివారులో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేను అడ్డుకోవడంతో కాంగ్రెస్ కార్యకర్తలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు మధ్య కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే ఎలాంటి సమాధానం చెప్పకుండా అక్కడ నుంచి వెళ్లిపోయారు.

సంక్షిప్త వార్తలు

◆ నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని 11కేవీ కరీంనగర్ రోడ్డు ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పట్టణ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సుధాకర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హనుమాన్‌నగర్, వేములవాడ కమాన్, ఆర్‌టీఏ ఆఫీస్, లింగారెడ్డిపల్లి ఎక్స్ రోడ్డు, టూటౌన్ పోలీస్ స్టేషన్, సీసీ గార్డెన్ ప్రాంతాలలో గురువారం ఉదయం 7.30 నుంచి 10.30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. అలాగే కోటిలింగాల ఆలయం, ఎన్‌టీఆర్ నగర్, సుభాష్‌నగర్, శ్రీరాంనగర్, ముదిరాజ్‌గడ్డ, ప్రాంతాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 11 వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

దుబ్బాకలో..

దుబ్బాకటౌన్: దుబ్బాకలో 11కేవీ ఫీడర్ పరిధిలోని ఎస్సీ, డబల్ బెడ్రూం కాలనీ, రేపల్లెవాడలో విద్యుత్‌లైన్ల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగింపు కారణంగా గురువారం ఉదయం 8 నుంచి 10 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీఈ గంగాధర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

◆ దివ్యాంగులకు ఉపాధి

సిద్దిపేట ఎడ్యుకేషన్: సమర్థనం దివ్యాంగుల సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర కో ఆర్డినేటర్ నల్లపు శ్రవణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి అలాగే శిక్షణ అనంతరం ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు 63648 67804, 63648 63218 నంబర్‌లను సంప్రదించాలని సూచించారు.

◆ మందుబాబులకు జరిమాన

సిద్దిపేటకమాన్: మద్యంతాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పలు ప్రాంతాలలో తమ సిబ్బందితో కలిసి నాలుగు రోజుల క్రితం నిర్వహించిన వాహన తనిఖీల్లో ఏడుగురు పట్టుబడ్డారు. వారిని బుధవారం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి వారికి రూ.12,500 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

◆ శాంతియుతంగా జాతర జరుపుకోండి

బెజ్జంకి(సిద్దిపేట): శాంతియుత వాతావరణంలో లక్ష్మీనర్సింహస్వామి జాతర జరిగేలా చూడాలలని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను సూచించారు. బెజ్జంకి టీటీడీ కల్యాణమండపంలో బుధవారం జాతర నిర్వహణపై సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ప్రభాకర్, నర్సయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజు, శ్రీనివాస్‌రెడ్డి, ఐలయ్య, శ్రీను, కిషన్, వేణు తదితరులు పాల్గొన్నారు

◆ స్వశక్తి సంఘాలకు సోలార్ ప్లాంట్

హుస్నాబాద్‌రూరల్: మండల స్వశక్తి సంఘాలకు సోలార్ ప్లాంట్ మంజూరైనట్లు ఏపీఎం భిక్షపతి బుధవారం తెలిపారు. రూ.4కోట్లతో సోలార్ ప్లాంట్‌ను రాములపల్లి, మడద, మహ్మదాపూర్ గ్రామాలకు చెందిన నాలుగు గ్రామైక్య సంఘాలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించనున్నట్లు చెప్పారు.

◆ సమస్యలను పరిష్కరించాలని వినతి

దుబ్బాకటౌన్: తమ సమస్యలను పరిష్కరించాలంటూ పంచాయతీ కార్యదర్శులు అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. టీఎస్‌జీఓ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వర్ మాట్లాడుతూ.. సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లామన్నారు.

దళారులకు అమ్మి మోసపోవద్దు

ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

గజ్వేల్: రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి సూచించారు. గజ్వేల్ మార్కెట్‌యార్డులో ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ వెంకటేశ్‌గౌడ్‌తో కలిసి బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్ వెస్లీ, సూపర్‌వైజర్ మహిపాల్, సహకార సంఘం సీఈఓ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధర పొందండి

బెజ్జంకి(సిద్దిపేట): కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతులకు సూచించారు. బెజ్జంకితో పాటు మండలంలోని గుండారం, పెరుకబండ, చిలాపూర్, రేగులపల్లె, తిమ్మయపల్లె, గాగిళ్లాపూర్, వీరాపూర్, తోటపల్లి, దేవక్కపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో 46 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమాలలో ఫ్యాక్స్, ఏఎంసీ చైర్మన్‌లు తన్నీరు శరత్‌రావు, పులి కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్, ఏపీఎం నర్సయ్య, ఏఓ సంతోష్ వైస్ చైర్మన్‌లు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, రత్నాకర్‌రెడ్డి, సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాలుగురోజుల్లో జమ

కొండపాక(గజ్వేల్): ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే నాలుగు రోజుల్లో అకౌంట్లో డబ్బులు జమచేస్తారని డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రవీంద్రనగర్, మేదినీపూర్, కొండపాక, దమ్మక్కపల్లిలో ధాన్యం కొనుగోళ్లను ఆయన ప్రారంభించారు. మాజీ ఎంపీపీ అనసూయ, పీఏసీఎస్ డైరెక్టరు సురేందర్ రావు, తహసీల్దార్ దిలీఫ్ నాయక్, ఎంపీడీఓలు వెంకటేశ్వర్లు, రాంప్రసాద్, ఐకేపీ ఏపీఎం మగ్దుం, పీఏసీఎస్ అధికారి రాజు తదితరులు పాల్గొన్నారు.



గజ్వేల్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

మిట్టపల్లిలో..

సిద్దిపేటఅర్బన్: మిట్టపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ చైర్మన్ చింతల శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ధాన్యాన్ని పొలాల వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ దుర్గారెడ్డి, సీఈఓ ఎల్లయ్య, రాములు, అంకుశావళి, బాలకృష్ణారెడ్డి, సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

జాలపల్లిలో..

మద్దూరు(హుస్నాబాద్): ప్రభుత్వం నిర్వహించే కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత అన్నారు. దూళ్మిట్ట మండలంలోని జాలపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కమలాకర్‌యాదవ్, సాయిలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

నంగునూరు(సిద్దిపేట): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని పీఏసీఎస్ చైర్మన్లు మహిపాల్‌రెడ్డి, రమేశ్‌గౌడ్ రైతులకు సూచించారు. బద్దిపడగ, జేపీతండా, సిద్దన్నపేట, నంగునూరులో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సరిత, ఆర్‌ఐ లింగం, కాంగ్రెస్ నాయకుల యాదగిరి, బొమ్మల యాదగిరి, శంకర్, సత్తయ్య, నాగరాజు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

చిన్నకోడూరు మండలంలో..

చిన్నకోడూరు(సిద్దిపేట): మండల పరిధిలోని అనంతసాగర్, చర్లఅంకిరెడ్డిపల్లి, సికింద్లాపూర్ గ్రామాల్లో గంగాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ కనకరాజు ప్రారంభించారు. ఇబ్రహీంనగర్, గోనెపల్లి, పెద్దకోడూరు, గంగాపూర్, రామంచ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం ఆంజనేయులు ప్రారంభించారు.

గిట్టుబాటు ధర కల్పించాలి

మర్కూక్(గజ్వేల్): రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మాజీ జెడ్పీటీసీ రాంచంద్రం యాదవ్, మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని చేబర్తి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో జగదేవ్‌పూర్ పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఉపసర్పంచ్ స్వామి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లేశం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.